
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । గురువారం 25-09-2025
Medchal - Malkajgiri । Thursday 25-09-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 120 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 120 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com

## విజయవాడ హాటెస్ట్ సిటీ కూల్ పీపుల్

- విజయవాడ ఉత్సవ్‌లో తెలుగు భాష, సంస్కృతి వైభవాన్ని ప్రశంసించిన ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్
- తెలుగు భాష సాహిత్యభరితం, సంగీతభరితం - అందుకే అందమైనది
- నవరాత్రుల్లో అమ్మవారిని తొమ్మిది రోజులు పూజించడం భారతీయుల అదృష్టం
- మహిళా శక్తిని గౌరవించడం భారతీయ సంప్రదాయం
- ఆంధ్రప్రదేశ్ విద్య, వైద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వేగంగా అభివృద్ధి
- వికసిత భారత్ కల కాదు - నిజం అవుతోంది
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో వికసిత ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు
- ఉపరాష్ట్రపతి అయ్యాక తొలి అధికారిక పర్యటన విజయవాడకే
- విజయవాడ ప్రజల ఆతిథ్యం హృదయాన్ని తాకింది
- కనకదుర్గ పేరులోనే అనుగ్రహం, ప్రేమ, అమృతం
- విజయవాడ ఉత్సవ్ కు శ్రీకారం చుట్టిన ఎంపీ కేశినేని శివనాథ్ పై ప్రత్యేక ప్రశంసలు

2 లో



## వ్యూహ రచనల్లో పొలిటికల్ పార్టీలు

# 42 శాతం రిజర్వేషన్ తో కేటాయింపులు

**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఈ నెలాఖరులోపు హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం అఫిడ విట్ దాఖలు చేయాల్సిన గడువు సమీపిస్తుండటంతో ప్రభుత్వం ఎన్నికల కసరత్తును మొదలెట్టింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఎన్నికల నిర్వహణలో భాగంగా జెడ్పిటిసి( జడ్పీ చైర్మన్) ఎంపిటీసీ( ఎంపీపీ) సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్లకు అంతర్గత ఆదేశాలు జారీ చేశారు.**

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 24:**

బీసీలకు కుల గణన సర్వే ద్వారా నలభై రెండు శాతం, ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు 2018 లో కేటాయించిన లెక్కల ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేయాలని పలు డైరెక్షన్ల ఆయన సూచించారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా జడ్పీ సీఈవో, పంచాయతీ అధికారి, ఎంపీడీఓలు జిల్లా, మండలం, గ్రామాల వారి గా రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసినట్లు విశ్వసనీయ సమాచారం. రిజర్వేషన్లకు సంబంధించింది పూర్తి వివరాలను ఎక్కడ బయటకు ఒక్క కుండ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సీరియస్గా జిల్లా కలెక్టర్ అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల అంశంపై సంబంధిత అధికారులు దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు మెజార్టీగా మార్పులు చేర్పులు కానున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం

...మిగతాది 2 లో

## రాజకీయ నాయకులపై సంచలన వ్యాఖ్యలు

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 24:**

జీ తెలుగు న్యూస్ అచీవర్స్ అవార్డ్స్2025 కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు. జీ టీవి వివిధ రంగాల్లో దూసుకెళ్తుందన్నారు. ఈ పురస్కారాలు ఇవ్వడం వెనుక అసలు ఉద్దేశ్యం.. యువతను ప్రోత్సహించడమేనన్నారు వెంకయ్య నాయుడు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసంతో.. దేశం కోసం ముందుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకులకు కొన్ని చురకలంటించారు వెంకయ్యనాయుడు. ప్రజాస్వామ్య దేశంలో ఎమ్మెల్యేలు, మంత్రులు పద్ధతిగా నడుచుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఈ రోజుల్లో అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులంతా.. బూతులు మాట్లాడుతున్నారన్నారు. అంతేకాకుండా కుటుంబ సభ్యులను విమర్శించడం, అనవసరమైన విషయాలలో జోక్యం చేసుకొని అవమానించడం చేస్తున్నారన్నారు. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో రోల్ మోడల్‌గా

...మిగతాది 2 లో

## శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం



**జయభేరి, తిరుమల :**

భక్తులు వాహన సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించేందుకు ఈ ఏడాది 36 ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసింది. 1.16 లక్షల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు, రోజూ 25 వేల SSD టోకెన్లు విడుదల చేయనుంది. భక్తుల రద్దీ దృష్ట్యా అన్ని ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేసి.. వీఐపీ బ్రేక్ దర్శనం స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేసింది. భక్తులకు ప్రసాదం అందించేందుకు రోజూ 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్ రెడీ చేసింది.

...మిగతాది 2 లో

## పీపుల్స్ ప్లాజాను 'బతుకమ్మ ప్లాజా'గా మారుద్దాం



- తెలంగాణ తల్లి చేతి నుండి బతుకమ్మను తొలగించిన దుర్మార్గులను తరిమి కొట్టేదాకా మన పోరాటం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పీపుల్స్ ప్లాజా లో జరిగిన బతుకమ్మ సంబరాల్లో సహచర ఎమ్మెల్యే లతో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.
- BRS పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు
- ఉప్పల్ నుండి భారీగా పాల్గొన్న మహిళలు

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 24:**

తెలంగాణ ఆడబిడ్డలందరికీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే పీపుల్స్ ప్లాజాను శాశ్వతంగా 'బతుకమ్మ ప్లాజా'గా మార్చుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రజలు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా తమ భాషను, సంస్కృతిని గర్వంగా చాటుకోవాలనేది కేసీఆర్ కల అని కేటీఆర్ గుర్తు చేశారు. దుబ్బాకలో ఉన్నా.. దుబాయ్‌లో ఉన్నా.. వారాసిగూడలో ఉన్నా.. వాషింగ్టన్‌లో ఉన్నా.. అమీర్‌పేట్ లో ఉన్నా.. అమెరికాలో ఉన్నా.. ఖైరతాబాద్‌లో ఉన్నా.. ఖతార్‌లో ఉన్నా... ఎక్కడ ఉన్నా మన భాషను, సంస్కృతిని గొప్పగా మాట్లాడుకోవడమే కేసీఆర్ ఆశయం. అందుకే మనం తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి సాధించుకున్నాం

...మిగతాది 2 లో



## కాళేశ్వరం నివేదిక

- హైకోర్టుకు వెళ్లిన ఐఏఎస్ స్మితా సబర్వాల్!

**జయభేరి, హైదరాబాద్ :**

కాళేశ్వరం అంశంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ ఐఏఎస్ ఆఫీసర్ స్మితా సభర్వాల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని సవాల్ చేసిన ఆమె.. ఆ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ వేశారు. నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషన్‌లో కోరినట్లు తెలుస్తోంది. కాగా ఇప్పటికే ఈ వ్యవహారంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషీ హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు ఇటీవల ఊరట లభించిన విషయం తెలిసిందే. కమిషన్ నివేదిక సిఫారసుల ఆధారంగా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా స్మితా సభర్వాల్ సైతం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే ప్రస్తుతం ఆమె పిటిషన్ రిజిస్ట్రీ పరిశీలనలో ఉండగా.. పరిశీలన పూర్తయి లిస్ట్ అయిన తర్వాత విచారణకు వచ్చే అవకాశం ఉంది.

## క్రికెట్ మైదానం నుంచి ఉగ్రవాద శిబిరాల వరకు

2 లో

## 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా హైదరాబాద్

- హైదరాబాద్ లో 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' జీసీసీ ప్రారంభం
- అమెరికా వెలుపల, భారత్ లో మొట్టమొదటిది ఇదే
- 75 మిలియన్ డాలర్ల పెట్టుబడి.. వేల మందికి కొత్తగా ఉద్యోగాలు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్



**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్‌ను 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'హెచ్‌సీఏ హెల్‌త్‌కేర్' సంస్థ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. 'హెచ్‌సీఏ హెల్‌త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## 42 శాతం రిజర్వేషన్ తో కేటాయింపులు

ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు, 2024 కులగణన ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లను కల్పించాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా మండలాల వారిగా కులాల జనాభా లెక్కల పై అధికారులు దృష్టి సారించి వివరాలను సేకరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో కేటాయించిన రిజర్వేషన్లను 2006, 2013, 2019ను సైతం పరిగణలోకి తీసుకొని రొటేషన్ సిస్టంలో కొత్త రిజర్వేషన్లు జాబితాలను రూపొందిస్తున్నారు. ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% సీట్లు కేటాయించేందుకు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆ లెక్కలను పరిగణలోకి తీసుకొని రిజర్వేషన్లు మార్పులు చేర్పులు చేయనున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో రిజర్వేషన్లను పదేళ్లుగా అమలు చేయాలని జీవో తీసుకొచ్చింది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను కాంగ్రెస్ ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసి రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు అమలుకు కార్యచరణ సిద్ధం చేసింది. బీసీ, ఎస్సీ,ఎస్టీలకు కేటాయించిన తర్వాతే మిగిలిన స్థానాలు జనరల్ కేటాయించి.. అందులో మొత్తం మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయించనుంది. వాళ్ళ లెక్కన జిల్లా వ్యాప్తంగా మొత్తం రిజర్వేషన్ సిస్టం మారుతుంది. దీంతో స్థానిక పోరు ఎన్నికల్లో ఏ గ్రామం, మండలం, జిల్లాలో ఎవరికి రిజర్వేషన్ కేటాయించబడతాయని పలువురు ఆశావహులు ఆసక్తిగా ఎదురుచూపులు చూస్తున్నారు. రాష్ట్రస్థాయిలో పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి జిల్లా జడ్పీ చైర్మన్ల కు రిజర్వేషన్లు ఖరారు చేయగా, జిల్లా స్థాయిలో కలెక్టర్లు జెడ్పిటిసి ఎంపీపీ, ఎంపీటీసీలో స్థానాలకు రిజర్వేషన్లు కేటాయిస్తారు.

## రాజకీయ నాయకులపై.. వ్యాఖ్యలు

ఉండాల్సిన నేతలంతా.. ఇలా ఒకరినొకరు విమర్శించుకోవడం చాలా బాధాకరమన్నారు వెంకయ్యనాయుడు. మీరు బూతులు మాట్లాడితే.. మీకు ఓటేసే ప్రజలు పోలింగ్ బూత్‌లోనే సమాధానమిస్తారని ఆయన హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు హుందాగా ఉండాలని.. ఆరోగ్యకరమైన భాషలో మాట్లాడాలని వెంకయ్యనాయుడు సూచించారు. అంతేకాకుండా రాజకీయ పార్టీలు పరస్పర దూషణలకు దిగకుండా.. ప్రజా సమస్యలపైనా దృష్టి పెట్టాలన్నారు. ప్రజాప్రతినిధులు తాము ఎదుగుతూ.. దేశం ఎదుగుదలకు కృషి చేయాలని వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. భారతదేశం ఇవాళ ప్రపంచవ్యాప్తంగా ఒక గుర్తింపు పొందిన దేశంగా తయారైందని.. దేశం మరింత అభివృద్ధి చెందడానికి అందరూ కష్టపడి కృషి చేయాలన్నారు. భారత సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిదని.. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలన్నారు. సమయపాలన, క్రమశిక్షణ, అంకితభావం చాలా ముఖ్యమని.. యువత తప్పకుండా పాటించి తమ లక్ష్యాలను చేరుకోవడానికి ముందుకెళ్లాలని వెంకయ్యనాయుడు చెప్పారు.

## శ్రీవారికి పట్టువస్త్రాలు.. సీఎం

**గరుడసేవ రోజున 14 రకాల వంటకాలు**

ఇక తిరుమలకు వచ్చే భక్తుల కోసం గరుడసేవ రోజున 14 రకాల వంటకాలను టీటీడీ ఏర్పాటు చేసింది. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కేంద్రంలో రోజూ ఉదయం 8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు అన్నప్రసాద వితరణ జరగనుంది. భక్తులకు ఇబ్బంది లేకుండా తిరుమలలో 24 ప్రాంతాల్లో సుమారు 4వేల వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. తిరుపతిలో అలిపిరి లింక్ బస్‌స్టాండ్, నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్, ఇస్కాన్ గ్రౌండ్, ఎస్వీ మెడికల్ కాలేజ్ గ్రౌండ్, భారతీయ విద్యాభవన్ గ్రౌండ్, దేవలోక్, AP టూరిజం ఓపెన్ ఏరియాల్లో మొత్తం 5250 ద్విచక్ర వాహనాలకు, 2700 కార్లకు పార్కింగ్ స్థలం కేటాయించారు.

**పార్కింగ్ ప్రదేశం నుంచి తిరుమలకు ప్రత్యేక బస్సులు**

పార్కింగ్ ప్రదేశాల నుండి తిరుమలకు ఆర్టీసీ బస్సులను కూడా నడపనున్నారు. సాధారణ రోజుల్లో ఆర్టీసీ బస్సుల ద్వారా 1900 ట్రిప్పులు, గరుడసేవ రోజున 3200 ట్రిప్పులు తిరిగేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా 2వేల మంది టీటీడీ భద్రతా సిబ్బంది, 4700 పోలీసు సిబ్బంది, 450 సీనియర్ అధికారులు విధులు నిర్వహించనున్నారు.

**అవాంచనీయ ఘటనలు తలెత్తకుండా ప్రత్యేక నిఘా**

తిరుమలలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా నగరం వ్యాప్తంగా ఉన్నా 3,000 సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం చేశారు. పారిశుద్ధ్యం కోసం 2300 సిబ్బందితో పాటు, 960 మంది అదనపు సిబ్బంది నియమించారు. కల్యాణకట్టలో భక్తుల తలనీలాల సమర్పణకు అందుబాటులో 1150 మంది క్షురకులు ఉండనున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 28 రాష్ట్రాల నుండి వచ్చిన 298 బృందాల ప్రదర్శనలు జరగనున్నాయి. గరుడ సేవ రోజున 20 రాష్ట్రాల నుండి వచ్చిన 37 బృందాలు సంప్రదాయ, ఆధ్యాత్మిక కళారూపాల ప్రదర్శన చేయనున్నారు.

**వైద్య శిభిరాల ఏర్పాటు**

తిరుమలకు వచ్చే భక్తుల ఆరోగ్య దృష్ట్యా వారు ఏవైనా అనారోగ్య సమస్యలకు గురైతే వెంటనే వైద్య సేవలు అందించేందుకు 60 మంది డాక్టర్లు, 60 మంది పారా మెడికల్ సిబ్బంది టీటీడీ ఏర్పాటు చేసింది. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 14 అంబులెన్స్ లు కూడా టీటీడీ ఏర్పాటు చేసింది.

## 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా హైదరాబాద్

ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు' అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. 'ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొట్టమొదటి జీసీసీని ఏర్పాటు చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం. ఇది హైదరాబాద్‌కున్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం' అని పేర్కొన్నారు. '4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు) పెట్టుబడి పెట్టనుంది. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా, ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. ఐటీ, సప్లై చైన్, ప్రొక్యూర్‌మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయి' అని చెప్పారు. 'హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోంది. ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా రూపాంతరం చెందుతోంది. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుంది' అని అన్నారు. కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్క్స్, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు.

## పీపుల్స్ ప్లాజాను 'బతుకమ్మ ప్లాజా'గా మారుద్దాం

అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో వందల మంది పిల్లలు బలిదానం చేశారని, ఈరోజు ఈ వేడుకల్లో ఉన్న ప్రతి బతుకమ్మలో అమరవీరుడు తెలంగాణ అభివృద్ధి పట్ల నవ్వుతున్నట్లు కనిపిస్తున్నాడని కేటీఆర్ భావోద్వేగంగా చెప్పారు. ఒకప్పుడు తమ భాషను తక్కువగా చూసిన చోటే ఇప్పుడు గౌరవం దక్కిందని కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు తెలంగాణ భాషలో పాటలు లేకుండే కానీ, ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర భాషలోనే గొప్ప పాటలు వస్తున్నాయని చెప్పారు. ఇది తెలంగాణ సాధించుకున్న విజయమని తెలిపారు. చివరగా.. "మన కేసీఆర్‌ని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేదాకా, తెలంగాణ తల్లి చేతి నుండి బతుకమ్మను తొలగించిన దుర్మార్గులను ఇక్కడి నుంచి తరిమి కొట్టేదాకా మన పోరాటం ఆగకూడదు" అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# క్రికెట్ మైదానం నుంచి ఉగ్రవాద శిబిరాల వరకు

**భారత్–పాకిస్తాన్.. రెండూ దాయాది దేశాలే.. ఒకే తాను ముక్కలే.. కానీ ఏడు దశాబ్దాలుగా ఇరు దేశాల మధ్య శత్రుత్వం కొనసాగుతోంది. పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. వైరం ఏటా పెరుగుతోంది. ఈ ఏడాది పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఈ వైరం మరింత పెరిగింది.**




ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్.. భారత్ తలుచుకుంటే చరిత్ర పటంలో మిగలదు. కానీ, అక్కడి పాలకులు, ఉగ్రవాదులు పాకిస్తానీలకు అణువనువునా విద్వేషం పెంచి పోషిస్తున్నారు. భారత వ్యతిరేకులుగా మారుస్తున్నారు. ఇందుకు తాజా నిదర్శనం ఆసియా కప్ 2025 సూపర్ 4లలో భాగంగా సెప్టెంబర్ 21న జరిగిన భారత్-పాకిస్తాన్ మ్యాచ్ క్రికెట్ మ్యాచ్. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఓపెనర్ సహీబ్‌జాదా ఫర్హాన్ తన 50 పరుగుల సందర్భంగా బ్యాట్‌ను తుపాకీలా పట్టుకుని కాల్చినట్లు అభినయించడం, హారిస్ రౌఫ్ 'రాఫెల్' విమానం కూల్చినట్లు చేతులతో సూచించడం వంటి సంఘటనలు ప్రపంచవ్యాప్తంగా వైరల్ అయ్యాయి. ఈ చర్యలు 'జెంటిల్‌మెన్స్ గేమ్' నుంచి యుద్ధ వాతావరణంగా మార్చాయి. మ్యాచ్ తర్వాత భారత్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పాకిస్తాన్ కెప్టెన్‌తో షేక్ హ్యాండ్‌లు చేయకపోవడం, సిరీస్ గెలిస్తే పాకిస్తాన్ వ్యక్తి చేత అవార్డు స్వీకరించకపోవాలని నిర్ణయం తీసుకోవడం ఈ విద్వేషాన్ని మరింత ఊపందుకునేలా చేసింది.

పాకిస్తాన్ క్రికెటర్లు మ్యాచ్‌లో చూపిన అభినయాలు క్రీడా స్ఫూర్తిని దెబ్బతీస్తూ, దేశంలోని ఉగ్రవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఫర్హాన్ తన బ్యాట్‌ను ఏకే-47 తుపాకీలా పట్టుకుని భారత జట్టు దిగ్బంధనం వైపు 'కాల్చినట్లు' చేయడం, రౌఫ్ 'రాఫెల్' విమానం కూల్చినట్లు చేతులతో సూచించి '6-0' అని చూపించడం (ఆపరేషన్ సిందూర్‌లో పాక్ 6 భారత విమానాలను కిందపడేశామనే తప్పుడు ప్రచారానికి సూచన) వంటివి సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శలకు దారితీశాయి. ఈ చర్యలు పాకిస్తాన్ సమాజంలోని 'ముజాహిద్ మెంటాలిటీ'ని మైదానంలోకి తీసుకువచ్చినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఇది క్రికెట్‌ను రాజకీయ ఆయుధంగా మార్చి, భారత్‌పై విద్వేషాన్ని ప్రదర్శించడానికి ఉదాహరణగా మారింది. ఫలితంగా, భారత జట్టు పాక్ ఆటగాళ్లతో దూరం పాటించడం మొదలుపెట్టింది, ఇది క్రీడా భావనలకు విరుద్ధమని అంతర్జాతీయ క్రికెట్ సంఘాలు చర్చిస్తున్నాయి.మే 7 భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే) మరియు పాకిస్తాన్‌లోని 9 ఉగ్రస్థావరాలపై దాడి చేసి, 100 మంది ఉగ్రవాదులను చంపింది. ఈ దాడుల్లో జైష్-ఏ-మహ్మద్ (జెఎమ్) ప్రధాన కార్యాలయం బహావల్‌పూర్‌లోని మర్కజ్ సుభానల్లా, లష్కర్-ఏ-తొయిబా (ఎల్ఎటి) మురీద్కేలోని మర్కజ్ తైబా వంటి కీలక స్థావరాలు ధ్వంసమయ్యాయి. ఈ దాడుల్లో జెఎమ్ ప్రధాని మసూద్ అజర్ కుటుంబ సభ్యులు 10 మంది మరణించారు, అతని సోదరుడు యూసుఫ్ అజర్ (1999 కాందహార్ విమాన హైజాక్ చేసినవాడు) సహా. మసూద్ అజర్ 1999లో భారత విమానాన్ని హైజాక్ చేసి విడుదలైన ముగ్గురు ఉగ్రవాదుల్లో ఒకడు, జెఎమ్‌ను స్థాపించి పార్లమెంట్, పుల్వామా దాడులకు కారణమయ్యాడు. ఈ దాడులు పాహల్గామ్ టెర్రర్ అటాక్ (ఏప్రిల్ 22, 2025లో 26 మంది మరణాలు)కు ప్రతీకారంగా జరిగాయి. ఈ సంఘటనలు పాక్ ఉగ్రవాద యంత్రాంగానికి తీవ్ర దెబ్బ తీసుకొచ్చాయి.ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్-ప్రాయోజిత ఉగ్రవాద సంస్థలు పీవోకే, పంజాబ్ నుంచి కైబర్ పక్తూంఖ్వా (కేపీకే)కు తమ స్థావరాలను తరలిస్తున్నాయి. జెఎమ్, ఎల్ఎటి, హిజ్బుల్ ముజాహిదీన్ (ఎచ్ఎమ్) వంటి సంస్థలు కేపీకేలోని మాన్సెహ్రా, గర్హీ హబీబుల్లా వంటి ప్రాంతాల్లో కొత్త శిబిరాలు నిర్మిస్తున్నాయి.

> **సెప్టెంబర్ 14న మాన్సెహ్రాలో జెఎమ్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ జరగడం ఈ మార్పును స్పష్టం చేసింది. పాక్ ప్రభుత్వం ఈ చర్యలకు మద్దతు ఇస్తూ, ఉగ్రవాదులకు సురక్షిత ప్రదేశాలు అందిస్తోంది. ఇది భారత్‌పై తదుపరి దాడులకు తయారి చేస్తున్నట్లు తెలుస్తోంది. ధ్వంసమైన ఉగ్రస్థావరాల పునర్నిర్మాణంపై పాకిస్తాన్ ఉగ్రవాద యంత్రాంగం పట్టుదలను చూపిస్తోంది.**

ఈ తరలింపు భారత దాడుల నుంచి రక్షణ కోసం, అఫ్ఘనిస్తాన్ సరిహద్దు సమీపంలోని కఠిన భూభాగాన్ని ఉపయోగించడానికి జరుగుతోంది. సెప్టెంబర్ 14న మాన్సెహ్రాలో జెఎమ్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ జరగడం ఈ మార్పును స్పష్టం చేసింది. పాక్ ప్రభుత్వం ఈ చర్యలకు మద్దతు ఇస్తూ, ఉగ్రవాదులకు సురక్షిత ప్రదేశాలు అందిస్తోంది. ఇది భారత్‌పై తదుపరి దాడులకు తయారి చేస్తున్నట్లు తెలుస్తోంది.ధ్వంసమైన ఉగ్రస్థావరాల పునర్నిర్మాణంపై పాకిస్తాన్ ఉగ్రవాద యంత్రాంగం పట్టుదలను చూపిస్తోంది. బహావల్‌పూర్‌లోని సుభానల్లా కాంప్ కాంప్లెక్స్ (సరిహద్దు నుంచి 200 కి.మీ. దూరం), మురీద్కేలోని ఎల్ఎటి కేంద్ర కార్యాలయాలు పాక్ ప్రభుత్వ సహాయంతో పునర్నిర్మిస్తున్నాయి. మురీద్కేలో ఆగస్టు 18 నుంచి డిమాలిషన్ పూర్తి చేసి, సెప్టెంబర్ 7 నాటికి పునర్నిర్మాణం ప్రారంభమైంది, 2026 ఫిబ్రవరి నాటికి పూర్తి స్థాయికి చేర్చాలని లక్ష్యం. పాక్ ప్రభుత్వం 4 కోట్లు మద్దతు ఇచ్చింది, 'ఫ్లడ్ రిలీఫ్' పేరిట డబ్బులు సేకరిస్తూ ఈ పనులకు ఉపయోగిస్తున్నారు. ఈ చర్యలు ఉగ్రవాదాన్ని పునరుజ్జీవనం చేస్తూ, భారత్‌పై కొత్త ముప్పును సృష్టిస్తున్నాయి.ఆసియా కప్ మ్యాచ్‌లో పాక్ క్రికెటర్ల ప్రవర్తన, ఉగ్రస్థావరాల తరలింపు, పునర్నిర్మాణం భారత్-పాకిస్తాన్ మధ్య విద్వేషం ద్వంద్వాన్ని స్పష్టం చేస్తున్నాయి. క్రికెట్ మైదానంలో 'తుపాకీ, విమాన ధ్వంసం' అభినయాలు ఉగ్రవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుంటే, ఆపరేషన్ సిందూర్ తర్వాత కేపీకేలో కొత్త శిబిరాలు భవిష్యత్ దాడులకు సిద్ధం కావడాన్ని సూచిస్తున్నాయి. భారత్ ఈ ముప్పును ఎదుర్కోవడానికి డిప్లొమసీ, సైనిక చర్యలు మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

## విజయవాడ హాటెస్ట్ సిటీ కూల్ పీపుల్



**జయభేరి, విజయవాడ, సెప్టెంబరు 24:**

విజయవాడ పున్నమి ఘాట్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించిన విజయవాడ ఉత్సవ్ - 2025లో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పాల్గొని, నగర ప్రజల మనసు హత్తుకునేలా ప్రసంగించారు. ప్రారంభంలో అందరికీ "తెలుగు భాషలో నమస్కారం" చెప్పి తన ప్రసంగాన్ని కొనసాగించిన ఉపరాష్ట్రపతి తెలుగు భాష అందం, సాహిత్యం, సంగీతం వైభవాన్ని ప్రశంసిస్తూ, "అందమైన తెలుగులో పాడిన పాటలు అద్భుతంగా ఉంటాయి. సాహిత్యభరితంగా, సంగీతభరితంగా ఉండటమే తెలుగు భాషను ప్రత్యేకం చేస్తోంది" అని అన్నారు. విజయవాడ ఉత్సవ్ మరిన్ని దశాబ్దాలు, శతాబ్దాలు కొనసాగాలని ఆకాంక్షించిన ఆయన, నవరాత్రి ఉత్సవాల ప్రత్యేకతను గుర్తుచేశారు. "దేశవ్యాప్తంగా దుర్గా నవరాత్రులు ఎంతో ప్రత్యేకం. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని భక్తితో పూజించే సంప్రదాయం భారతీయుల అదృష్టం. ఇది సాంప్రదాయానికి, సంస్కృతికి అద్దం పడుతోంది" అని పేర్కొన్నారు. మహిళా శక్తిని గౌరవించడం భారతీయ సంప్రదాయమని, అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా కొలవడం ద్వారా శక్తి, భక్తి రెండూ లభిస్తాయి అని ఉపరాష్ట్రపతి చెప్పారు. విజయవాడ ప్రత్యేకతపై ఆయన మాట్లాడుతూ.. "విజయవాడ హాటెస్ట్ సిటీ, కూల్ పీపుల్. రాబోయే రోజుల్లో విజయవాడ దేశంలోనే అభివృద్ధి చెందిన నగరంగా నిలవబోతోంది" అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పై మాట్లాడుతూ, "విద్య, వైద్యం రంగాల్లో రాష్ట్రం ముందుకు సాగుతోంది. వికసిత భారత్ అనేది ఒక కల కాదు, అది నిజం. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు వెళ్తోంది. శాస్త్ర, సాంకేతిక, వైద్య, విద్య రంగాల్లో కూడా రాష్ట్రం విశేష పురోగతిని సాధిస్తోంది" అని అన్నారు. ఉపరాష్ట్రపతి బాధ్యతలు చేపట్టిన తర్వాత తన మొదటి అధికారిక పర్యటన విజయవాడకే రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ఆయన, "విజయవాడలో అద్భుతమైన గౌరవం లభించింది. ఇక్కడి సంప్రదాయాలు, సంస్కృతి దేశానికి గర్వకారణం. కనక దుర్గ అమ్మ పేరులోనే అనుగ్రహం, ప్రేమ, అమృతం నిక్షిప్తమై ఉంది" అని భావోద్వేగంగా తెలిపారు. మంత్రులు, అధికారులు అందరూ కలసి రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరుతూ, రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాక, ఉత్సవ వేదికపై గాయని గీతా మాధురి పాడిన పాటలను ఉపరాష్ట్రపతి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగం, విజయవాడ ఉత్సవ్ లో పాల్గొన్న వేలాది మంది ప్రజల్లో ఉత్సాహాన్ని నింపగా, నగర అభివృద్ధి పై ఆయన విశ్వాసపూర్వక మాటలు హాజరైన వారందరిలో ఆనందాన్ని కలిగించాయి.




## మహిళలకు మోడీ మరో గిఫ్ట్

**జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:**

దేవి నవరాత్రి పండుగ సందర్భంగా కేంద్రం మహిళలకు ఒక ముఖ్యమైన బహుమతిని ప్రకటించింది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద 25 లక్షల అదనపు ఉచిత గ్యాస్ కనెక్షన్లను ఆమోదించింది. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ఉజ్వల యోజన లబ్ధిదారుల సంఖ్య 105.8 మిలియన్లకు చేరుకుంటుందని పెట్రోలియం - సహజ వాయువు మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ పథకం కింద 2.5 మిలియన్ల డిపాజిట్ రహిత కనెక్షన్ల కోసం ప్రభుత్వం మొత్తం రూ.676 కోట్ల ఖర్చును ఆమోదించింది. ఇందులో కనెక్షన్‌కు రూ.2,050 చొప్పున రూ.512.5 కోట్లు అలాగే సబ్సిడీ కోసం రూ.160 కోట్లు కేటాయించారు.

ఒక 14.2 కిలోల గ్యాస్ సిలిండర్‌కు రూ.300 సబ్సిడీ, సంవత్సరానికి గరిష్ఠంగా తొమ్మిది సిలిండర్ల వరకు వర్తిస్తుంది.ఈ పథకం కింద ప్రభుత్వం, చమురు మార్కెటింగ్ కంపెనీలు గ్యాస్ సిలిండర్, ప్రెజర్ రెగ్యులేటర్, సేఫ్టీ గొట్టం, కన్స్యూమర్ కార్డ్, ఇన్‌స్టాలేషన్ ఛార్జీల ఖర్చును భరిస్తాయి. మొదటి రీఫిల్ - స్టవ్ కూడా ఉచితంగా అందిస్తారు.అర్హత ఉన్న మహిళలు ఒక సరళమైన కేవైసీ ఫామ్.. డిప్రివేషన్ డిక్లరేషన్ ను ఆన్‌లైన్‌లో లేదా సమీపంలోని ఏదైనా ప్రభుత్వరంగ LPG ఏజెన్సీలో అందజేయాలి. అప్లికేషన్ ధృవీకరణ తర్వాత కనెక్షన్లు జారీ చేస్తారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుదారులు సవరించిన ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది .ఈ పథకం మే 2016లో ప్రారంభమైంది.

మొదటి దశలో 80 మిలియన్ల కనెక్షన్ల లక్ష్యం సెప్టెంబర్ 2019లో పూర్తయ్యింది. ఆ తర్వాత ఉజ్వల 2.0 ఆగస్టు 2021లో ప్రారంభమై జనవరి 2022 నాటికి అదనంగా 10 మిలియన్ కనెక్షన్లు జారీ చేశారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నవరాత్రి సందర్భంగా 2.5 మిలియన్ల అదనపు కనెక్షన్లను విడుదల చేయడం మహిళల గౌరవానికి ప్రాధాన్యత ఇస్తుందని.. ఇది దుర్గాదేవి వంటి మహిళలను గౌరవించాలనే ప్రధాని మోదీ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఉజ్వల పథకం మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, కుటుంబాల భవిష్యత్తును మెరుగుపరచడంలో చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించిందని ఆయన అన్నారు.

# హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

- బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరీ చేయాలి
- 30 ఏళ్ల ప్రజా పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించాలి
- గార్ల మండల అఖిలపక్ష నేతల డిమాండ్

**జయభేరి, గార్ల, సెప్టెంబర్ 24:**



గార్ల మండల పరిధిలోని రాంపురం పరిసర ప్రాంతంలో గల పాకాలేటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరీ చేసి,తక్షణమే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని గార్ల మండల అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు.తెలంగాణ విద్యావంతులు వేదిక ఆధ్వర్యంలో పాఖాలేటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం బుధవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో అఖిలపక్ష నేతలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ,ఇటీవల కాలంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి జరుగుతున్న అసత్య ప్రచారాలను అఖిలపక్ష నేతలు తీవ్రంగా ఖండించారు.ప్రజలను పక్కదారి పట్టించేలా జరుగుతున్న ప్రచారంలో నిజనిజాలను ప్రజలే గ్రహిస్తారని అన్నారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వానికి పంపిన పలు అభివృద్ధి పనుల ప్రతిపాదన జాబితాలో గార్ల నుండి వయా రాంపురం,మద్దివంచ,గుండ్రాతి మడుగు వరకు గల రోడ్డును అభివృద్ధి పరచుటకు, అందులో భాగంగా పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని సైతం కలుపుకొని పంపిన ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం మాత్రమే తెలిపినదనీ అన్నారు.గత 30 సంవత్సరాలుగా బ్రిడ్జి నిర్మాణం కోసం అనేక ప్రజా పోరాటాలు నిర్వహించినప్పటికీ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వాలు పూనుకోకపోవడం ఈ ప్రాంత ప్రజల పట్ల ఆయా ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడమే అన్నారు.బ్రిడ్జి నిర్మాణానికి కావలసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం అయినా సరే మంజూరు చేసి బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి రాంపురం ,మద్దివంచ, పులిగుట్టతండ, కొత్త తండ, తదితర గ్రామాల ప్రజలకు రహదారి సౌకర్యం కల్పించాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు.

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పాఖాలయేరు ఉధృతంగా ప్రవహించినప్పుడు ఎంతోమంది ప్రాణాల పోతున్నప్పటికీ బ్రిడ్జి నిర్మాణాన్ని ఓట్లతో ముడి పెట్టడం పాలక పార్టీలకు సరికాదన్నారు. పాకాల యేటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వానికి నిధులు కేటాయించమని ప్రతిపాదనలు పంపడం వెనక తన బాధ్యతను కేంద్ర ప్రభుత్వానికి వదిలేయడం తప్ప మరొకటి కాదు అని అన్నారు. కేంద్రం నుంచి నిధులు వస్తే నిర్మాణం చేస్తాం, లేకపోతే లేదన్నట్లు వివరించడం తెలంగాణ ప్రభుత్వానికి సరైనది కాదన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమలుపరిచి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా నిధులు కేటాయించి త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు .ఈ సమావేశంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ జంపాల,తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు,సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు ఎండి షర్ఫుద్దీన్,బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు వజ్రం నాగేశ్వరరావు,సిపిఐ మండల నాయకులు పోతుల నరసింహారావు,బిజెపి రాష్ట్ర నాయకులు రాహుక విమల్ కుమార్ జైన్,బిజెపి మండల అధ్యక్షులు నక్క శివకృష్ణ,బిఎస్పి మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్న, టిఆర్ఎస్ నాయకులు ముంగి రాములు, టీజేఎస్ నాయకులు ఎడ్ల రాజేందర్, సేవాలాల్ సేన నాయకులు గుగులోత్ సాయికుమార్, జనసేన నాయకులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## బాక్స్ డ్రైన్ పనుల నాణ్యత ప్రమాణాలను పాటించాలని

- భవాని నగర్ కాలనీ లో జరుగుతున్న బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**జయభేరి, మల్లాపూర్ :**

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీ కామన్ వద్ద 78 లక్షల రూపాయలతో జరుగుతున్న RCC బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాక్స్ డ్రైన్ పనుల నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, కాప్రా సర్కిల్ AE శ్రవంతి, స్థానిక నాయకులు కటర్ల భాస్కర్, పైళ్ల ప్రవీణ్, సంతోష్ యాదవ్, రంగారెడ్డి, మల్లారెడ్డి, సతీష్ రెడ్డి, స్థానిక కాలనీ వాసులు, బాబు, అజీమ్, శ్రీమన్నారాయణ, హనుమాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లల కోసం వాక్సినేషన్ ఏర్పాటు

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**జయభేరి, కాప్రా :**

మీర్పేట్ హెచ్ బి కాలనీ పరిధిలో వార్డు కార్యాలయంలో చిన్న పిల్లల కోసం ఏర్పాటు చేసిన వాక్సినేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్ (టీకాలు వేయడం) అనేది మీ బిడ్డను ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షించడానికి చాలా అవసరమని, ఈ టీకాలు వారి శరీరానికి వ్యాధులతో పోరాడటానికి శిక్షణ ఇస్తాయి, తద్వారా వారు ఆ వ్యాధులకు గురికాకముందే రోగనిరోధక శక్తిని అభివృద్ధి చేస్తాయని, వ్యాక్సినేషన్ షెడ్యూల్‌ను అనుసరించడం ద్వారా, పిల్లలు ముఖ్యమైన వ్యాధుల నుండి రక్షించబడతారని తెలిపారు. టీకాలు బీసీజీ, పోలియో, మీజిల్స్, గవదబిళ్లలు, రుబెల్లా, డిఫ్తీరియా, టెటానస్, పెర్టుసిస్ (కోరింత దగ్గు), హెపటైటిస్ బి, మరియు హిబ్ వంటి తీవ్రమైన వ్యాధుల నుండి పిల్లలను రక్షిస్తాయని అన్నారు. వాక్సినేషన్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాగుబాయి మరియు సిబ్బందితో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దుర్గామాత సన్నిధిలో మహా అన్నదానం



**జయభేరి, గార్ల, సెప్టెంబర్ 24:**


మహబూబాబాద్ జిల్లా, గార్ల పట్టణ కేంద్రంలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.భక్తులు, భవాని మాలదారులు,కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భవాని మాలదారులు గుగులోతు శ్రీను,హరికృష్ణ, ఎస్సై రియాజ్ పాషా, భూక్యా నాగేశ్వరావు, విమల్ కుమార్ జైన్, హతీరామ్ నాయక్,సామ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు బ్యూటిషన్ పై శిక్షణ



**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 24:**

తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్ ద్వితీయ సంవత్సర ఇంటర్ విద్యార్థినులకు ఒకేషనల్ విద్యలో భాగంగా బ్యూటీ వెల్నెస్ పై ఇంటర్ షిప్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ అంబటి శోభారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భువనగిరి పట్టణ కేంద్రంలో శిక్షణను అందిస్తున్నట్టు తెలిపారు. ఈ శిక్షణ పది రోజులపాటు క్విన్స్ బ్యూటీ పార్లర్లో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన లక్ష్యం విద్యార్థులు పుస్తకాలకు పరిమితి కాకుండా ప్రాక్టికల్స్ ట్రైనింగ్ ద్వారా భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను సులభంగా పొందేలా చేయబడుతుందని అన్నారు. విద్యార్థులు ప్రాక్టికల్ శిక్షణను పొందడం ఎంతో అవసరమని ఈ ప్రోగ్రామును పిల్లలకు శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో క్విన్స్ బ్యూటీ పార్లర్ ఓనర్ అలివేలు, కోఆర్డినేటర్ పి. కిషన్ ,ఒకేషనల్ టీచర్ సునీత విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 3 వ రోజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో శ్రీ రాజరాజేశ్వరి మాత శ్రీ మహాగౌరీ అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చినారు. అమ్మవారికి వాసవి మహిళల ల చే 108 రకాల ప్రసాదాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించినారు. సాయంత్రం అమ్మవారిని మాడవీధులలో పల్లకి సేవ కోలాటాలచే నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పానగంటి మల్లయ్య, అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న BRS నాయకులు వడ్త్య రమేష్



**జయభేరి, కొండ మల్లేపల్లి :**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కొలువైన శ్రీ శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో BRS పార్టీ కొండ మల్లేపల్లి మండల అధ్యక్షుడు రామవత్ దాస్రూ నాయక్ మాజీ BRS మండల అధ్యక్షుడు శ్రావణ్ రెడ్డి రామావత్ రమేష్ నాయక్ జాగ్రూ భవోజీ కొర్ర బీమా నాయక్ యువ ఈవెంట్ అధినేత కొర్ర కోటేష్ నాయక్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చెంగిచెర్ల గాంధీ నగర్ కాలనీలో ఘనంగా దేవీ శరనవరాత్రి ఉత్సవాలు

- 3వ రోజు శ్రీ అనపూర్ణ దేవీ మాత అలంకరణలో భక్తులకు దర్శనంఇచ్చిన అమ్మవారు
- పాల్గొన్న బోడుప్పల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్



**జయభేరి, మేడిపల్లి, అక్టోబర్ 24 :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ కాలనీ శ్రీ దుర్గ భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా దేవీ శరనవరాత్రి ఉత్సవాలలో భాగంగా 3వ రోజు అమ్మావారు శ్రీ అనపూర్ణ దేవీ మాత అలంకరణలో భక్తులు అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీ నగర్ కాలనీ శ్రీ దుర్గ భవాని యూత్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్ ముఖ్యఅతిధిగా విచ్చేసి మండపంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం గాంధీ నగర్ శ్రీ దుర్గ భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



మండపంవద్ద అన్నదాన కార్యక్రమంలో కాలనీ వాసులతో కలసి మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్ చేతులమీదుగా అన్న ప్రసాదం చేశారు. అనంతరం కొత్త లక్ష్మి రవిగౌడ్ మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రజలందరూ ముఖ్యంగా గాంధీ నగర్ వాసులు సుఖ సంతోషాలతో ఉండాలని కార్పొరేషన్ ప్రజలకు మరియు మా రెండవ డివిజన్లోని గాంధీ నగర్ కాలనీ వాసులకు ఇతర కాలనీల ప్రజలకు దేవీ శరన వరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ నగర్ కాలనీ వాసులు, మహిళాలలు పిల్లలు, గాంధీ నగర్ కాలనీ శ్రీ దుర్గ భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధరాలు జయశ్రీని దాతలు ఆదుకోవాలి

**జయభేరి, గార్ల, సెప్టెంబర్ 24:**



గార్ల పట్టణ కేంద్రం పుట్ట కోట బజారుకు చెందిన అనాధరాలు జయశ్రీ తనను దయార్ద హృదయులైన దాతలు ఆదుకోవాలని వేడుకుంటుంది.పుట్టకోట బజారుకు చెందిన కీర్తిశేషులు కార్పెంటర్ వృత్తి పని చేస్తూ తండ్రి వీర బ్రహ్మాచారి,తల్లి మల్లికాంబ,ఆ కుటుంబానికి నలుగురు ఆడపిల్లలు, నాగేంద్రమ్మ జయశ్రీ, ఉదయశ్రీ, లక్ష్మీ ప్రసన్న,ఇద్దరు కుమారులు ఓంకార్ చారి, రామ్మోహన్ చారి,గతంలో నివాసం ఉండేవారు. ప్రస్తుతం అనాధగా మారిన జయశ్రీ, ఒకవైపు తల్లి దండ్రులను కోల్పోయి,మరోవైపు మెట్టినిల్లు భర్త జార్జి ముల్కనూరు, వారికి దూరమై,గార్ల రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాంపై సుమారు రెండు సంవత్సరాల నుంచి 24 గంటల పాటు బ్రతుకు సన్నగిల్లి గుర్తుపట్టని స్థితిలో అనాధగా జీవనం సాగిస్తున్నది.అనాధరాలు జయశ్రీ పరిస్థితి గమనించి వజ్రం నాగేశ్వరరావు బుధవారం ఆమె చెంతకు చేరి 2 చీరలు,టవల్, 2 చెద్దర్లు,రూ. 5 వందల నగదును అందజేశారు.ఓ ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కత్తి బాలరాజు తన వంతుగా తన శిష్యురాలైన జయశ్రీకి ఒక వస్త్రాన్ని అందజేశారు.దయామయులైన దాతలు ఆదుకుంటారని మనసు పూర్వకంగా జయశ్రీ వేడుకుంటున్నది.ఈ కార్యక్రమంలో కందునూరు ఈశ్వర్ లింగం,జాన్ ఖాన్, భూక్య నాగేశ్వరరావు,పళ్ళ నరసయ్య,పిల్లల మర్రి వీరస్వామి,రాజశేఖర్, పిడమర్తి సిద్ధార్థ,యాకూబ్ పాషా,తోడేటి శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పక్క రాష్ట్రానికి తరలుతున్న యూరియా

**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి:**

యూరియా కోసం రైతులు వ్యవసాయ పనులను సైతం వదులుకొని ఉదయాన్నే క్యూ లైన్లలో చెప్పులు పెట్టి పడి కాపులు కాస్తుంటే... మరోపక్క వ్యాపారులు అధికారుల కళ్ళుగప్పి అధిక రేట్లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అంతేకాకుండా పక్కనున్న మహారాష్ట్రకు సైతం యదేచ్ఛగా తరలించేస్తున్నారు. దీంతో వ్యవసాయ అధికారుల పనితీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాటారం మండలం గంగారంలోని డీసీఎంఎస్2 గోదాంలో 220 యూరియా బస్తాలు లోడు రాగా అర్ధరాత్రి 140 యూరియా బస్తాలను షాపు నిర్వాహకుడు అక్రమంగా విక్రయించి తరలించాడు.విషయం తెలుసుకున్న రైతులు డీసీఎంఎస్ సెంటర్ ముందు ఆందోళనకు దిగారు. వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించారు.

వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేయగా ఈపాస్ లో నమోదు చేయకుండా, సరైన బిల్లులు, రసీదులు లేకుండా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వకుండా అర్ధరాత్రి అమ్మకాలు జరిపినట్టు తేల్చారు. సుమారు నాలుగు లక్షల 67 వేల రూపాయలను సీజ్ చేశారు. అమ్మకాలను నిలిపివేసి, స్టాఫ్ సేల్ ఆర్డర్ తో పాటు సోకాస్ నోటీసులు జారీ చేసి లైసెన్స్ సస్పెన్షన్ చేశారు. మహాదేవపూర్లో మూడు రోజుల క్రితం ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం2 ఎరువుల దుకాణం నుండి అర్ధరాత్రి అక్రమంగా యూరియా తరలిస్తున్నారని రైతులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో యూరియాతో వెళుతున్న ట్రాక్టర్ ను సీజ్ చేశారు. యూరియా కోసం పడి కాపులు కాసి రైతులు ప్రాణాలను సైతం వదులుతున్నారు. ఇలాంటి తరుణంలో అక్రమ యూరియా జోరుగా రవాణా జరుగుతుండడంతో వ్యవసాయ శాఖ అధికారులు అక్రమ రవాణాను అరికట్టడంలో విఫలమవుతున్నారని. అక్రమార్కులకు సహకరిస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి యూరియా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తున్నారు.



## హెరిటేజ్ షాపును ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు దాసరిరాజు

**జయభేరి, గజ్వేల్, సెప్టెంబర్ 24 :**

గజ్వేల్ పట్టణంలో హెరిటేజ్ షాపును ప్రారంభించిన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు దాసరి రాజు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రకాల నాణ్యత కలిగిన పదార్థాలను అందించడమే వారి లక్ష్యమని వారు కొనియాడారు. తమ యొక్క షాప్ లో ఐస్ క్రీమ్స్, కూల్ డ్రింక్స్, శీతల పానీయాలు తదితర పదార్థాలు లభిస్తాయని వారు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన పదార్థాలను అందించడంలో వెనకడుగు వేయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో తపిరుద్దీన్ అజ్మత్, శ్రీను, షరీఫ్, స్వామి తదితరులు పాల్గొన్నారు

## జాతీయ సేవా పథకం దినోత్సవం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జాతీయ సేవా పథకం దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ విభాగాలు 1&2 ఆధ్వర్యంలో కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ లో చేరడం ద్వారా విద్యార్థులకు సామాజిక సేవ అలవడుతుందని అలాగే నేషనల్ క్యాంప్ చేసిన విద్యార్థులకు ఆ సర్టిఫికెట్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ వి మకట్లాల్, బి. సురేష్, వి. వెంకటేష్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్




**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 24:**

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిర రెడ్డి ఆధ్వర్యంలో స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు నాలుగు ప్రత్యేక వైద్య విభాగాల నిపుణుల వైద్య పరీక్షలు చికిత్సలు అందించబడుతున్నాయని ఈ పథకాన్ని ప్రతి మహిళలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. కంటి వైద్య నిపుణులు, స్త్రీ వైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్ వైద్య బృందాలు హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నారని, మహిళల సమస్యను చెప్పి వైద్య పరీక్షలు చేయించుకొని, మందులు తీసుకొని టైం ప్రకారం వాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రాజయ్య, పీహెచ్సీ వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- డాక్టర్ స్వాతి



**జయభేరి, కోరుట్ల:**

ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసమే ప్రభుత్వం మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని వైద్యాధికారి ని డాక్టర్ స్వాతి లక్ష్మణ్ తెలిపారు.బుధవారం అల్లమయ్యగుట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి సశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జరిగిన వైద్య శిబిరంలో ఆమె మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే తమ యొక్క కుటుంబం అంతా ఆరోగ్యవంతంగా ఉంటుందని తెలిపారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అర్జున్, గైనకాలజిస్ట్ డాక్టర్ రూహి మంజూర్, జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ ఇంతియాజ్ అలీ, జనరల్ సర్జరీ నిపుణులు డాక్టర్ అచ్యుత్ పాల్గొన్నారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని మున్సిపల్ కార్మికులతో పాటు 114 మంది సద్వినియోగం చేసుకున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ స్వాతి లక్ష్మణ్, డాక్టర్ రాధా రాణి, కమ్యూనిటీ ఆర్గనైజర్ మజీద్, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యతా శిబిరాలతో చక్కటి నడవడిక

- సామాజిక సేవలో ఎన్ఎస్ఎస్ సేవలు ప్రశంసనీయం
- చక్కటి ప్రతిభ కనబరుస్తున్న హంస మెడికల్ కళాశాల విద్యార్థులు
- కాళోజి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నందకుమార్ రెడ్డి



**జయభేరి, ములుగు, సెప్టెంబర్ 24 :**


ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులను పాఠ్యాంశాలతో పాటు సామాజిక సేవలో ప్రోత్సహించడమే జాతీయ సేవా పథకం లక్ష్యమని కాళోజి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నందకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సిద్దిపేట జిల్లా క్షీరసాగర్ లోని హంస మెడికల్ కాలేజ్ లో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఊహించని విపత్తుల నిర్వహణలో ఎన్ఎస్ఎస్



సాహస కృత్యాలు ప్రశంసనీయమని కొనియాడారు. ముఖ్యంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు జాతీయ సమైక్యత శిబిరాల్లో పాల్గొనడం ద్వారా చక్కటి నడవడిక, క్రమశిక్షణకు దోహదపడుతుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ స్వచ్ఛభారత్, సర్వేజనా సుఖినోభవంతు వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి యువతను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సమాజ శ్రేయస్సు పట్ల బాధ్యత, చక్కటి సంబంధాలను మెరుగుపరచుకోవడం, విద్యార్థులను దేశ సేవలో భాగస్వాములను చేయడం లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ దేశవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సామాజిక సేవకు అంకితం అవ్వాలని ఆకాంక్షించారు. హంస మెడికల్ కళాశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరుస్తుండగా, వారు దేశవ్యాప్తంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు తనను మంత్రముగ్ధుల్ని చేసినట్లు చెప్పారు. దేశ పురోభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, దీనిని దృష్టిలో పెట్టుకొని పట్టణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఇందులో భాగస్వాములను చేసినట్లు చెప్పారు. విద్యార్థుల్లో కల్మషం లేని భావన ఉంటుందని, విద్యకు ఆటంకం లేకుండా సామాజిక సేవలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హంస మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ ఆయనను ఘనంగా సత్కరించగా, ఈ కార్యక్రమంలో వివిధ యూనివర్సిటీల శాఖల అధిపతులు డాక్టర్ మల్లేశ్వర్, డాక్టర్ రాం కుమార్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నూరుస్ షెహర్ ఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కత్తి శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విద్యాధరి క్షేత్ర మహత్యం అద్భుతం

- పర్వదినాల్లో దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం
- కంచి స్వామి ఆశీస్సులు, కంచి పీఠం ఆధ్వర్యంలో చక్కటి నిర్వహణ
- వేద మంత్రాలు మధ్య శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు
- తెలంగాణ రాష్ట్రానికి వర్గల్ క్షేత్రం ఆశీర్వాదం
- శరవేగంగా శ్రీ విద్యాధరి ఆలయం అభివృద్ధి చెందాలని ఆకాంక్ష
- అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులతో చక్కటి విద్యావంతులు కావాలి
- జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**జయభేరి, వర్గల్, సెప్టెంబర్ 24 :**

వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర మహత్యం గొప్పదని, ఈ పర్వదినాల్లో అమ్మవారిని దర్శించుకోవాలనే సంకల్పం నెరవేరిందని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండల కేంద్రంలోని శ్రీ విద్యాధరి ఆలయాన్ని దర్శించుకుని ఆమె శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో పేద పండితులు కవితను శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం కాగా, కంచి స్వామి ఆశీస్సులు కంచి పీఠం ఆధ్వర్యంలో చక్కటి నిర్వహణ ఉన్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా పేద పండితులు పూజాది కార్యక్రమాలు కార్యక్రమాలు చేయడం సంతృప్తి కలిగించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి వర్గల్ క్షేత్రం ఆశీర్వాదం కాగా, దేశంలోనే ఉన్నత పుణ్యక్షేత్రంగా ఎదగాలని ఆమె అన్నారు. అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులతో ఆలయాన్ని దర్శించిన చిన్నారులు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కాగా మొదటగా ఆమెను క్షేత్ర నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. లీగల్ సెల్ నేత, జాగృతి రాష్ట్ర నాయకులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ తదితరులు ఆమె వెంట ఉన్నారు.



## అన్నపూర్ణేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం

**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 24:**

తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో శ్రీ దుర్గాభవాని సేవా సమతి ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా దుర్గా మాత అమ్మవారు మూడవరోజు అన్నపూర్ణేశ్వరిగా అలంకారంలో అమ్మ వారికి భక్తులు పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాన్ని రాళ్ల బండి వేదమంత్రోచనాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి దద్దోజనం పులిహోర నైవేద్యంగా సమర్పించారు . ఈ కార్యక్రమంలో భవాని మాత మాల వేసుకున్న స్వాములు దిలీప్ కుమార్ భవాని, బాల నరసింహ భవాని, బన్నీ భవాని, సాయి భవాని, శశి కుమార్ భవాని, శ్రవణ్ కుమార్ భవాని, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారం

- మారనున్న చిలకమర్రి గ్రామం రూపురేఖలు
- ఎమ్మెల్యే శంకర్ సహకారంతో నూతన విద్యుత్ పనులకు శ్రీకారం
- ఎమ్మెల్యే శంకర్ కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 24 :**

విద్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారం. గ్రామస్తులకు తీరిన కరెంటు కష్టాలు. రంగారెడ్డి జిల్లా కొందూరు మండలం రేగడి చిలుక మర్రి గ్రామంలో విద్యుత్ సరఫరకు సంబంధించినటువంటి వసతులు ఏర్పాటుకు ఎమ్మెల్యే శంకర్ స్వయంగా మూడు నియంత్రికలు, పది విద్యుత్ స్తంభాలు*, ఏబీ స్విచ్లు, విద్యుత్ సరాఫరకు సంబంధించిన పూర్తిస్థాయి వసతులను ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ; విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు, రైతులకు నూతన విద్యుత్ వసతుల రూపకల్పనతో ఉపశమనం లభించిందని అన్నారు. ఎమ్మెల్యే శంకర్ చొరవతో తమ గ్రామ రూపురేఖలు మారబోతున్నాయని పూర్తిస్థాయిలో సమస్యలు వైదొలగాయని ఆనందం వ్యక్తం చేశారు. తమ గ్రామానికి ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి ఏ సమస్యలు ఉన్న నాయకులకు తెలపడం మాత్రమే ఆలస్యం! వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడం, సంబంధిత నాయకులతో మాట్లాడి గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రచించి ప్రజల పెట్టు పరిస్థితిలో కష్టాలు పడొద్దు అనే ఉద్దేశంతో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించి చిలకమర్రి గ్రామం అభివృద్ధి చెందడానికి సహకరిస్తున్న ప్రజా నాయకుడు శంకర్ అని అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే శంకర్ కు గ్రామస్తులు అందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## ఇడ్లీ, దోశెపై జీఎస్టీ వద్దు



**జయభేరి, చెన్నై, సెప్టెంబర్ 24:**

గతంలో అనేక స్లాబులున్న జిఎస్టి లో సరళీకృతం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేవలం రెండు స్లాబులు మాత్రమే ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుంది. అది నిన్నటి నుంచి అమల్లోకి వచ్చింది. ఇది దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని.. పన్ను విధానంలో సరికొత్త చరిత్రకు నాంది పలుకుతుందని మోడీ ప్రకటించారు. ప్రజల జీవన విధానంలో కూడా మార్పు వస్తుందని.. ప్రజల ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ జీఎస్టీ విధానంలో మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో నిరసనకు కారణమవుతోంది.దక్షిణాది రాష్ట్రాలలో కర్ణాటకలో కాంగ్రెస్, తెలంగాణలో కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్లో కూటమి, తమిళనాడులో డిఎంకె, కేరళలో వామపక్ష పార్టీ అధికారంలో ఉన్నాయి. కర్ణాటక మినహా మిగతా రాష్ట్రాలలో బిజెపి ఇంతవరకు సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. ఏర్పాటు చేసేందుకు అడుగులు వేస్తున్నప్పటికీ అవి అంతగా ఫలప్రదం కావడం లేదు. దక్షిణాది రాష్ట్రాల ప్రజల అవసరాలు ఏమిటో.. ఏ విధంగా అయితే వారు ఆదరిస్తారో ఇప్పటివరకు బిజెపికి ఒక దిశ అంటూ లేకుండా పోయింది. పైగా నాయకత్వం మార్పులను ఎప్పటికప్పుడు చేపడుతూ ఉండడం ఇక్కడి రాష్ట్రాలలో బిజెపికి దెబ్బగా మారింది. అటువంటి వాటి నుంచి గుణ పాఠాలు నేర్చుకోకపోగా.. మరింత పనికిమాలిన నిర్ణయాలను బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్నది. అది అంతిమంగా ఇక్కడ ప్రజల జీవితాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తోంది.కేంద్ర ప్రభుత్వం తాజాగా జిఎస్టి విషయంలో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ దక్షిణాది ప్రజలు ఇష్టంగా తినే ఇడ్లీ, దోశలపై జీఎస్టీ విధానాన్ని యధావిధిగా ఉంచడం పట్ల నిరసన వ్యక్తం అవుతుంది. ఉత్తరాది రాష్ట్రాలలో తినే చపాతి, పరోటా పై జిఎస్టి లేకుండా కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో దక్షిణాది రాష్ట్రాలలో ప్రజలు ఇష్టంగా తినే ఇడ్లీ, దోశలపై ఐదు శాతం జిఎస్టి విధానాన్ని అమలు చేయడం పట్ల ఇక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తర రాష్ట్రాలలోని ప్రజల తినే అల్పాహారాలపై పన్ను తొలగించి.. ఇక్కడి ప్రజలు తినే వంటకాలపై వివక్ష చూపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ విషయాన్ని ఏపీ శాసనసభలో ఎమ్మెల్యే రామకృష్ణ ప్రస్తావించారు.

## జనవరి నుంచి 40 వేలు పెరిగిన బంగారం



**జయభేరి, ముంబై, సెప్టెంబర్ 24:**

బంగారం ధరలు అనూహ్యంగా పెరుగుతున్నాయి. అమెరికా హెచ్ 1బీ వీసా రుసుము పెంపుదల ప్రభావం కూడా దీనిపై కనిపిస్తోంది. రూపాయి విలువ మరింత దిగజారడంతో దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధర రూ. 2,700 పెరిగి రూ. 1,18,900కు చేరుకుంది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించిన వివరాల ప్రకారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పసిడి గత మార్కెట్ సెషన్‌లో పది గ్రాములకు రూ. 1,16,200 వద్ద ముగిసింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పడిపోవడం వల్లనే బంగారం ధరలు పెరుగుతున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుత క్యాలెండర్ ఏడాదిలో బంగారం ధర 10 గ్రాములకు రూ. 39,950 పెరిగింది. గతేడాది డిసెంబర్ 31 బంగారం ధర రూ. 78,950 వద్ద ముగిసిన విషయం తెలిసిందే. వెండి ధరలు కూడా అదే బాటలో పయనిస్తున్నాయి. కిలో వెండి రూ. 3,220 పెరిగి రూ. 1,39,600కు చేరి, సరికొత్త గరిష్ఠ స్థాయిని నమోదు చేసింది. ఈ క్యాలెండర్ ఏడాదిలో వెండి ధర ఏకంగా రూ.49,900 పెరిగింది. డిసెంబర్ 31న వెండి ధర రూ. 89,700గా ఉంది. మరోవైపు, డాలర్ మారకంతో రూపాయి మంగళవారం 47 పైసలు క్షీణించి 88.75కు పడిపోయింది.పసిడి పరుగులు ఒక్క రోజులోనే రూ. 2 వేలు పెరగడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. దీపావళి నాటికి బంగారం ధరలు భారీగా పెరుగుతాయని అంతా అనుకుంటే, దానికి ముందే ధరలు ఈ స్థాయికి చేరుకోవడం అందరికీ ఆందోళనకు గురిచేస్తోంది. బంగారం ధరలు పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్నటువంటి పరిస్థితులే కారణమని చెప్పవచ్చు. ముఖ్యంగా బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వారికి పెరిగిన ధరలు ఇబ్బందికరంగా ఉన్నాయనే చెప్పాలి.



## ఒకవైపు హిట్ అంటూ ఫ్యాన్స్ రచ్చ.. మరోవైపు ఓజీ డిజాస్టర్ అంటూ ట్రోలింగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ OG (ఓజీ), గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన ఈ మాస్ యాక్షన్ డ్రామా విడుదలకు ముందే భారీ హైప్‌ను సొంతం చేసుకుంది. టాలీవుడ్‌తో పాటు ఇండియన్ సినీ ఇండస్ట్రీలో కూడా ఈ మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. బుధవారం రాత్రి నుంచే తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్ షోలు ప్రారంభం కాగా, అభిమానులు భారీ సంఖ్యలో థియేటర్లకు చేరుకుని పవన్ మ్యానియా ని చూసి ఫుల్ ఖుష్ అయ్యారు. సోషల్ మీడియాలో 'OG'కి సంబంధించిన రివ్యూలు వేగంగా వైరల్ అవుతున్నాయి. సినిమా చూసిన మెగా ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా సినిమా ఘన విజయం సాధించిందంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. BlockbusterOG హ్యాష్‌ట్యాగ్‌తో ట్రెండ్ చేస్తూ, పవన్ కళ్యాణ్ మాస్ స్క్రీన్ ప్రెజెన్స్, యాక్షన్ సీన్స్, డైరెక్టర్ సుజీత్ స్టైల్, తమన్ మ్యూజిక్ అన్ని అదిరిపోయాయని కొనియాడుతున్నారు. సినిమాలో పవన్ కళ్యాణ్‌కి ప్రతీ సీన్‌లో ఎలివేషన్స్ అదిరిపోయాయి, OG అంటే ఫ్యాన్స్ కోసం తీసిన ఫుల్ మాస్ ఫీస్ట్ అంటూ ఫ్యాన్స్ పాజిటివ్ కామెంట్లతో సోషల్ మీడియా నింపేస్తున్నారు. మరోవైపు యాంటీ ఫ్యాన్స్ రచ్చ కూడా ఓ రేంజ్‌లోనే ఉంది. సినిమా కథ, స్క్రీన్‌ప్లే విషయాల్లో తీవ్ర విమర్శలు చేస్తున్నారు. కొందరు యూజర్లు OGDisaster, SujeethFail అనే హ్యాష్‌ట్యాగ్‌లతో ట్రోల్ చేస్తూ, నెగిటివ్ టాక్‌ను పెంచుతున్నారు. పవన్ యాక్టింగ్ ఆశించిన స్థాయిలో లేదని, కథలో బలం లేదు, లాజిక్ లేని సీన్స్ ఎక్కువ ఉన్నాయని, ఎలివేషన్స్ తప్ప మరే ఎమోషన్ లేదు, డైరెక్టర్ సుజీత్ విఫలమయ్యాడు, "సాహో" తర్వాత కూడా అదే తప్పు మళ్లీ చేశారని ఆరోపణలు చేస్తున్నారు. "ఫ్యాన్స్‌ను టార్గెట్ చేసి మాత్రమే ఎలివేషన్స్ నడిపించారు. కథ ఎక్కడుందో ఎవరికీ అర్థం కాలేదు అంటూ కొన్ని కామెంట్లు వైరల్ అవుతున్నాయి.ఓజీ ఫ్యాన్స్‌కు మాత్రం మాస్ ట్రీట్‌గా మారగా, సాధారణ ప్రేక్షకుల దృష్టిలో మాత్రం మిశ్రమ అభిప్రాయాలే కనిపిస్తున్నాయి. బాక్స్ ఆఫీస్ వద్ద ఈ వారం చివరికి సినిమా పర్ఫామెన్స్ ఎలా ఉంటుందో చూడాలి. మూవీ అయితే రికార్డులు క్రియేట్ చేయడం ఖాయం అని ఫ్యాన్స్ అంటున్నారు.

## 'జైలర్2' వచ్చేది ఆరోజే..!



వరుస ఫెయిల్యూర్స్‌తో సతమతమవుతున్న సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు కమ్‌బ్యాక్ ఫిల్మ్‌గా నిలిచింది 'జైలర్2'. ఈ సినిమాతో కెరీర్‌లో మళ్లీ పుంజుకున్నారాయన. బాక్సాఫీస్ వద్ద 600కోట్లు వసూళ్లు సాధించిన ఈ సినిమా తమిళనాట బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో 'జైలర్2' కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ జరుపుకుంటున్నది. మంగళవారం చెన్నైలో మీడియాతో ముచ్చటించిన రజనీకాంత్ 'జైలర్2' రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.



## చీరలో చందమామలా..

అందాల ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు ఈ అమ్మడు తన అంద చందాలతో ఎంతో మంది మదిని దోచుకుంది. తాజాగా చీరలో తన అందంతో మరోసారి కట్టిపడేస్తుంది. మరి మీరు కూడా ఈ బ్యూటి లేటేస్ట్ క్యూట్ ఫొటోస్ పై ఓలుక్ వేయండి. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ధడక్ సినిమాతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. తర్వాత వరసగా సినిమాలు చేస్తూ తన అంద, చందాలతో అందరిమనసు దోచేస్తుంది. ప్రస్తుతం ఈ బ్యూటీ టాలీవుడ్, బాలీవుడ్‌లో వరసగా సినిమాలు చేస్తూ తన క్యూట్ నెస్‌తో అందరిని మాయ చేస్తుంది. గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్ సరసన దేవర మూవీలో నటించి తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకుంది ఈ ముద్దుగుమ్మ. టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. టాలీవుడ్ టు బాలీవుడ్ వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. ముఖ్యంగా రామ్ చరణ్ సరసన ఓ మూవీలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ గనుక రిలీజ్ అయితే ఈ అమ్మడు క్రేజ్ మరింత పెరిగే ఛాన్స్ లేకపోలేదు. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా చీరలో తన అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ఈ ఫొటోస్ చూసిన వారందరూ బ్యూటిఫుల్, క్యూట్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## కేరళ కుట్టికి బంపర్ ఆఫర్..

టాలీవుడ్ లో ఎంతో మంది కుర్ర హీరోల అనంతిక సనీల్ కుమార్.. తెలుగులో చాలా పాపులర్ హీరోయిన్. మొదటి సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ అమ్మడు.. ఆ తర్వాత 8 వసంతాలు మూవీతో ప్రశంసలు అందుకుంది. ఇప్పుడు ఇండస్ట్రీలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ ఆమె. మ్యాడ్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఫస్ట్ మూవీతో అందం, అభినయంతో కట్టిపడేసింది. ఇక ఇటీవల 8 వసంతాలు సినిమాతో నటిగా మంచి మార్కులు కొట్టేసింది. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యింది. తాజాగా ఈ అమ్మడు బంపర్ ఆఫర్ అందుకున్నట్లు తెలుస్తోంది. డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ నిర్మాతగా మారారు. ఆయన ఓ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఆయన కొత్త సినిమాలో 8 వసంతాలు ఫేమ్ అనంతిక సనీల్ కుమార్ నటించనుందట. ఈ సినిమాలో ఆమెతోపాటు యూట్యూబ్ స్టార్, మేమ్ ఫేమస్ సినిమా హీరో సుమంత్ ప్రభాస్ హీరోగా కనిపించనున్నాడని టాక్. అనంతికతోపాటు సుమంత్ సైతం ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంటున్నాడు. ఇదిలా ఉంటే.. అనంతికకు తెలుగులో మంచి అవకాశాలు క్యూ కట్టినట్లు సమాచారం. అలాగే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటున్న ఈ అమ్మడు.. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంది.



## ఆహా తెలుగు ఇండియన్ ఐడల్‌లో 'తెలుసు కదా' టీమ్..




ప్రముఖ తెలుగు సింగింగ్ రియాలిటీ షో తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఆహాలో ప్రతి శుక్ర, శనివారాల్లో కొత్త ఎపిసోడ్స్ టెలికాస్ట్ అవుతున్నాయి. అలా ఈ వారం తెలుగు ఇండియన్ ఐడల్ లో తెలుసు కదా టీమ్ సందడి చేయనుంది.

స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ నటించిన తాజా చిత్రం తెలుసు కదా. కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా ఈ మూవీలో హీరోయిన్లుగా నటిస్తున్నారు. దాదాపు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ రొమాంటిక్ ఎంటర్ టైనర్ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

తాజాగా తెలుసు కదా చిత్రం బృందం ఆహా తెలుగు ఇండియన్ ఐడల్ లో సందడి చేసింది. హీరో సిద్దుతో పాటు హీరోయిన్లు శ్రీనిధి, రాశీ ఖన్నా ఈ సింగింగ్ రియాలిటీ షోకు అతిథులుగా విచ్చేశారు. ఈ సందరర్భంగా షో హోస్ట్ లు సింగర్స్ శ్రీరామ చంద్ర, సమీరా భరద్వాజ్ తెలుసు కదా టీమ్ కు సాదర స్వాగతం పలికారు. అనంతరం తమ సినిమా విశేషాలను అందరితో పంచుకున్నారు హీరో సిద్దు ప్రస్తుతం ఈ పండగ స్పెషల్ ఎపిసోడ్ కు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. ముఖ్యంగా శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నాలు ట్రెడిషినల్ దుస్తుల్లో ఎంతో అందంగా కనిపించారు ఈ పండగ స్పెషల్ ఎపిసోడ్ సెప్టెంబర్ 26 (శుక్రవారం), 27 (శనివారం) తేదీల్లో సాయంత్రం ఏడు గంటలకు ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. తెలుసు కదా చిత్రంతో ప్రముఖ సెలబ్రిటీ స్టైలిస్ట్ నీరజ కోన దర్శకురాలిగా పరిచయం అవుతోంది. మిరాయ్ సక్సెస్ తో ఫుల్ జోష్ లో ఉన్న పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాను నిర్మిస్తోంది. దీపావళి కానుకగా అక్టోబర్ 17, 2025న తెలుసు కదా సినిమా విడుదల కానుంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**